ఆసుపత్రి, ఐటీఐ కాలేజ్ నిర్మాణానికి స్థల పరిశీలన

స్థల పరిశీలన చేస్తున్న ఎమ్మెల్యే కోరం, కలెక్టర్

ఇల్లెందు, మార్చి 10: ఇల్లెందు పట్టణంలో నూతన ప్రభుత్వ ఆసుపత్రి, ఐటీఐ కాలేజ్ నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య, కలెక్టర్ జితేష్ వి పాటిల్ సోమవారం స్థల పరిశీలన చేశారు. ఇల్లెందు పట్టణంలో 38 కోట్లతో నూతన 100 పడకల హాస్పిటల్ నిర్మాణం, 11.50 లక్షలతో ప్రభుత్వ ఐటీఐ కాలేజీ నిర్మాణం కోసం జేకే కాలనీ సింగరేణి స్థలాలను స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య, సింగరేణి ఇల్లెందు ఏరియా జీఎం ఈసం కృష్ణయ్య, తహసీల్దార్ రవికుమార్‌తో కలిసి స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు.

ఎల్ ఆర్ఎస్‌పై అవగాహన

కొత్తగూడెం అర్బన్, మార్చి 10: ఎల్ఆర్ఎస్ విధానంపై కొత్తగూడెం సబ్ రిజిస్ట్రార్ వేణుమాధవ్ సోమవారం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్‌కు వచ్చిన వారికి అవగాహన కల్పించారు. కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పన్నుల వసూళ్ల లక్ష్యాన్ని సాధించాలి

కొత్తగూడెం అర్బన్, మార్చి 10: ఈ ఆర్థిక సంవత్సరానికి ఇంటి పన్నుల వసూళ్ల నిర్దేశిత లక్ష్యాన్ని సాధించాలని మున్సిపల్ అధికారులను ఇన్‌చార్జ్ కమిషనర్ సుజాత ఆదేశించారు. ఆమె సోమవారం మున్సిపల్ కార్యాలయంలో బిల్ కలెక్టర్లు, కార్యాలయ సిబ్బందితో పన్నుల వసూళ్ల లక్ష్యంపై సమీక్షించారు. పన్నుల వసూళ్లు, బకాయిల వివరాలను తెలుసుకున్నారు. మొండి బకాయిదారులకు రెడ్ నోటీసులు ఇవ్వాలని, అవసరమైతే ఆస్తులను జప్తు చేయాలని ఆదేశించారు. పన్నుల వసూళ్లలో అలసత్వంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మేనేజర్ ప్రశాంత్, ఆర్ఓ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్అండ్‌పీసీ సిబ్బందికి శిక్షణ తరగతులు

కొత్తగూడెం సింగరేణి, మార్చి 10: సింగరేణి సెక్యూరిటీ సిబ్బందికి నాలుగు రోజులపాటు జరిగే ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణా తరగతులను ఎస్వోటు జీఎం (సెక్యూరిటీ) వేణుమాధవ్ సోమారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. సెక్యూరిటీ సిబ్బందికి క్రమశిక్షణ ముఖ్యమని అన్నారు. క్రమశిఇక్షణతో విధులు నిర్వహించినప్పుడే గుర్తింపు వస్తుందన్నారు. సిగ్నల్స్, ట్రాఫిక్ పాయింట్‌మన్ డ్యూటీస్, క్రౌడ్ కంట్రోల్ తదతర అంశాలపై నిపుణులు అవగాహన కల్పిస్తారని చెప్పారు.

విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలి

విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలిస్తున్న డీఈవో

అన్నపురెడ్డిపల్లి, మార్చి 10: విద్యార్థులు చదువుల్లో రాణించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని డీఈవో వెంకటేశ్వరాచారి అన్నారు. సోమవారం మండల పరిధిలోని రంగాపురం ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు. విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలని సూచించారు. పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు సెలవుపై వెళ్లడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష ఫైనాన్స్ అధికారి శ్రీనివాసు, జిల్లా సైన్స్ అధికారి చలపతిరాజు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు: ఎమ్మెల్యే జారే

అన్నపురెడ్డిపల్లి, మార్చి 10: ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందిస్తామని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఊటుపల్లి ఫైలట్ ప్రాజెక్టు పంచాయతీలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల కోసం భూమి పూజ చేశారు. అన్నపురెడ్డిపల్లిలో బాలాజీ వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించి ఈ నెల 12 నుంచి జరుగనున్న బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. తహసీల్దార్ జగదీశ్వర్ ప్రసాద్, ఎంపీడీవో మహాలక్ష్మి, నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని అప్‌గ్రేడ్ చేయాలి

భద్రాచలం, మార్చి 10: నాలుగు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతమైన భద్రాచలంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సూపర్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయాలని మాజీ ఎంపీ మిడియం బాబూరావు అన్నారు. సోమవారం ఆయన నేతృత్వంలో సీపీఎం బృందం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సదుపాయాలపై ఆరా తీశారు. అనంతరం ఆసుపత్రి సమస్యలపై ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ రామకృష్ణతో మాట్లాడి ఆసుపత్రికి అవసరమైన పరికరాలు, సిబ్బంది కొరత అంశాలపై చర్చించారు.

కాంగ్రెస్ నాయకులు వాస్తవాలు తెలుసుకోవాలి

భద్రాచలం, మార్చి 10: భద్రాచలంలో జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కపై ఎమ్మెల్సీ తాతా మధు అనుచిత వ్యాఖ్యలు చేశారని ఖండించిన కాంగ్రెస్ యువజన నాయకులు స్థాయిని బట్టి మాట్లాడాలని బీఆర్ఎస్ యువజన అధ్యక్షుడు మురాల డానియేల్ ప్రదీప్ హితవు పలికారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. వాస్తవాలు తెలుసుకోకుండా వ్యాఖ్యలు చేయడం, తెలియకుండా మాట్లాడడం తాతా మధు నైజం కాదన్నారు. ప్రభుత్వంలో ఉన్నప్పుడు ప్రజల సమస్యలు పరిష్కరించాలి తప్ప ప్రతిపక్ష నాయకులపై అవాకులు, చవాకులు పేలడం కరెక్ట్ కాదని హితవు పలికారు.

అడవి పంది దాడిలో వ్యక్తికి తీవ్ర గాయాలు

మణుగూరు టౌన్, మార్చి 10: అడవి పంది దాడి చేయడంతో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన మణుగూరు మండలం బుగ్గ గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన కొమరం సూరిబాబు అడవిలో తునికి పండ్లు ఏరడానికి వెళ్లాడు. ఈ క్రమంలో అక్కడే పొదల మాటున ఉన్న అడవి పంది ఒక్కసారిగా సూరిబాబుపై దాడి చేసింది. దీంతో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే తోటి గిరిజనులు అతడిని మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. బీఆర్ఎస్ నాయకులు కుర్రి నాగేశ్వరరావు, కుంట లక్ష్మణ్, ఆవుల నరసింహారావు, అక్కి నరసింహారావు, పద్దం శ్రీనివాస్, వేల్పుల సురేష్, గుర్రం సృజన్, జక్కం రంజిత్‌కుమార్ ఆసుపత్రికి వెళ్లి సూరిబాబును పరామర్శించారు.

భూ నిర్వాసితులకు మెరుగైన పరిహారం ఇవ్వాలి

మణుగూరు టౌన్, మార్చి 10: మణుగూరు సింగరేణి ఓసీ విస్తరణలో భాగంగా మణుగూరు, తిరుమలాపురం, రామానుజవరం, రెవెన్యూ పరిధిలో రెండు పంటలు పండే వ్యవసాయ సాగు భూములు కోల్పోతున్న నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం మెరుగైన నష్ట పరిహారం, ఆర్అండ్ఆర్ ప్యాకేజీ, సింగరేణిలో పర్మనెంట్ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు. మణుగూరులోని బీఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో నేతలు మాట్లాడుతూ.. ఎకరానికి రూ.40 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కుర్రి నాగేశ్వరరావు, కుంటా లక్ష్మణ్, ఆవుల నరసింహారావు, హక్కి నరసింహారావు, పదం శ్రీనివాస్, జక్కం రంజిత్‌కుమార్, వేల్పుల సురేష్, గుర్రం సృజన్ పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

ట్రైబల్ మ్యూజియం పనులు 20లోగా పూర్తికావాలి

ఐటీడీఏ పీవో రాహుల్

మ్యూజియంను పరిశీలిస్తున్న ఐటీడీఏ పీవో రాహుల్

భద్రాచలం, మార్చి 10: భద్రాచలంలోని ట్రైబల్ మ్యూజియం పనులు 20వ తేదీలోగా పూర్తి కావాలని ఐటీడీఏ పీవో రాహుల్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐటీడీఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను యూనిట్ అధికారులు, గిరిజన ప్రతినిధులు, మ్యూజియం కమిటీతో కలిసి పరిశీలించారు. పీవో మాట్లాడుతూ.. పనులను పది రోజుల్లో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. సంబంధిత మ్యూజియం కమిటీ సభ్యులు పనులు వేగవంతం చేసి 20న తప్పనిసరిగా పూర్తయ్యేలా శ్రద్ధ చూపాలన్నారు. కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్‌రాజ్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ చంద్రశేఖర్, ఉద్యానవనాధికారి ఉదయ్‌కుమార్, డీఎస్వో ప్రభాకర్‌రావు, స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాలరావు, డీఈ హరీష్, ఏఈ రవి, ఏపీవో పవర్ వేణు, ఈవో జీపీ శ్రీనివాసరావు, హెచ్‌వో చిట్టిబాబు, మ్యూజియం ఇన్‌చార్జ్ వీరాస్వామి పాల్గొన్నారు.

విద్యా ప్రమాణాలకు కెరీర్ గైడెన్స్ అవసరం

గిరిజన విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపడడానికి కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాం రూపొందించామని ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. సోమవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో యూనిట్ అధికారులతో మాట్లాడారు. కెరీర్ గైడెన్స్ ప్రోగ్రామ్‌ను తప్పనిసరిగా అవగతం చేసుకుని అనుకున్నది సాధించడానికి ఉపయోగపడుతుందన్నారు. ప్రతిఒక్కరూ ప్రత్యేక బాధ్యత తీసుకుని కార్యక్రమం విజయవంతానికి కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో ఐటీడీఏ ఏపీవో జనరల్ డేవిడ్‌రాజ్, ఆర్‌సీవో గురుకులం నాగార్జునరావు, డీడీ మణెమ్మ, ఎస్‌డీసీ రవీంద్రనాథ ఏవో సున్నం రాంబాబు, ఉద్యానాధికారి ఉదయ్‌కుమార్, ఎస్‌వో భాస్కరన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే పాయం భూమిపూజ

భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే పాయం

కరకగూడెం, మార్చి 10: ఫైలెట్ గ్రామ పంచాయతీగా ఎంపిక చేసిన రేగళ్ల పంచాయతీలోని రేగళ్ల, మద్దెలగూడెం గ్రామంలో మొత్తం 92 ఇందిరమ్మ ఇండ్లకు గానూ సోమవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మూడు ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా అన్ని శాఖల ప్రభుత్వ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి అనంతరం మాట్లాడారు.

పినపాక, మార్చి 10: మండలంలోని భూపాలపట్నం పైలట్ గ్రామంలో సోమవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు.

చెరువుల్లోకి నీటి విడుదల

బూర్గంపహాడ్, మార్చి 10: సీతారామ ప్రాజెక్టు కెనాల్ నుంచి మండలంలోని టేకులచెరువు, నకిరిపేట సమీపంలోని దోమలవాగు చెరువులకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సోమవారం నీటిని విడుదల చేశారు. ఈ ప్రాంత రైతుల వినతి మేరకు ఇరిగేషన్ మంత్రి సూచన లతో సీతారామ కెనాల్ నుంచి దోమలవాగుకు 75హెచ్‌పీ మోటారు ద్వారా నీటిని వదిలారు.

దళిత బిడ్డకు అరుదైన గౌరవం

ఇల్లెందు రూరల్, మార్చి 10: దళిత బిడ్డకు అరుదైన గౌరవం దక్కింది. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో సోమవారం జరిగిన విజన్ నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా భాషా సాంస్కృతిక సౌజన్యంతో భారత్ విభూషణ్ అవార్డును మండల పరిధిలోని మామిడిగుండాలకు చెందిన బొమ్మెర చినముత్యం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ధూం ధాం, గాన కోకిల అవార్డు రావడం ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు.

సావిత్రిబాయి పూలేకు నివాళి

నివాళులర్పిస్తున్న మహిళా సమాఖ్య నాయకులు

పాల్వంచ, మార్చి 10: తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతిని సోమవారం స్థానిక సీఆర్ భవన్‌లో మహిళా సమాఖ్య నిర్వహించింది. చిత్రపటానికి జిల్లా అధ్యక్షురాలు వీసంశెట్టి పద్మజ, నాయకులు ఈశ్వరమ్మ, పద్మ, లక్ష్మి, ధనమ్మ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాల్వంచలోనే మరోచోట జరిగిన వర్ధంతి కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు నివాళులర్పించారు.

ఇల్లెందు, మార్చి 10: మహిళల విద్యకు కృషి చేసిన తొలి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే దేశానికి ఆదర్శమని ఆవాజ్ జిల్లా కార్యదర్శి అబ్దుల్ నబి అన్నారు. సోమవారం ఇల్లెందు పట్టణం ఏలూరి భవనంలో సావిత్రి బాయిపూలే వర్ధంతి సందర్భంగా కేవీపీఎస్, ఆవాజ్, ఆదివాసీ గిరిజన సంఘాల ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలేకి నివాళి అర్పించారు. మన్నెం మోహన్‌రావు, కృష్ణ, సురేష్, పద్మ, రాజు, వీరయ్య, సత్యనారాయణ, లక్ష్మీనారాయణ, భద్రు, ఉమా, రమ పాల్గొన్నారు.

30 నుంచి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు

పర్ణశాల, మార్చి 10: పర్ణశాల దేవస్థానంలో ఈ నెల 30 నుంచి ఏప్రిల్ 12వ తేదీ వరకు శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు జరుగుతాయని సోమవారం అధికారులు తెలిపారు. ఏప్రిల్ 5న ఎదుర్కోలు, ఏప్రిల్ 6న నవమి, తిరు కల్యాణ మహోత్సవం, ఏప్రిల్ 7న సాయంత్రం రథోత్సవం ఉంటుందని పేర్కొన్నారు. ఇప్పటికే ప్రధాన ఆలయ గోపురాలకు పంచరంగులు వేసే పనులు ప్రారంభించారు.

సీసీ రోడ్లకు ఎమ్మెల్యే శంకుస్థాపన

శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

ఇల్లెందు రూరల్, మార్చి 10: మండల పరిధిలోని రాఘబోయిన గూడెం, చల్లసముద్రం, బొజ్జాయిగూడెం, ఇందిరానగర్, ఒడ్డుగూడెం, సత్యనారాయణపురం, మామిడిగుండాలలో సుమారు కోటి 25 లక్షలతో ఏర్పాటు కానున్న అంతర్గత రహదారులకు సోమవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య శంకుస్థాపన చేశారు. రాంబాబు, నాగరత్నమ్మ, మండల రాము, రాంబాబు, రజిని, ఆనంద్, ప్రసాద్, శివ, పద్మ, స్వాతి, సైదులు, రాంబాబు, రామారావు, బజారి, లక్ష్మయ్య, శంకర్, ఇందిరానగర్ యూత్ కాశి, నాగరాజు, యాకూబ్, రాము, బన్ను, తన్ను, రంజిత్ పాల్గొన్నారు.

ఇల్లెందుకు ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు

ఇల్లెందు, మార్చి 10: రాష్ట్ర ప్రభుత్వం ఇల్లెందుకు ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను మంజూరు చేసిందని ఎమ్మెల్యే కోరం కనకయ్య తెలిపారు. సోమవారం ఇల్లెందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి ఇల్లెందు నియోజకవర్గానికి 200 కోట్లతో నిర్మించే ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు, ఇల్లెందుకు 100 పడకల హాస్పిటల్, ఐటీఐ కాలేజీ, విద్యుత్ సబ్‌స్టేషన్లను మంజూరు చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. డానియేలు, పులి సైదులు, దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, రాము, పింగిలి నరేష్, బానోత్ రాంబాబు, చీమల నాగరత్నమ్మ, సాంబమూర్తి, జానీ పాల్గొన్నారు.

భద్రాద్రి రామయ్యకు ముత్తంగి అలంకరణ

భద్రాచలం, మార్చి 10: భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానంలో సోమవారం అంతరాలయంలోని మూలవరులకు హైదరాబాద్‌కు చెందిన భక్తులు రూ.30 లక్షలతో తయారు చేయించి సమర్పించిన ముత్యాలు పొదిగిన ప్రత్యేక గొడుగులను అర్చకులు స్వామివారికి ధరింపచేశారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి బేడా మండపంలో నిత్యకల్యాణాన్ని జరిపారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మెచ్చా నాగేశ్వరరావు

దమ్మపేట, మార్చి 10: మండలంలో పలు కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు సోమవారం పరామర్శించారు. మండల కేంద్రమైన దమ్మపేటలో అత్తులూరి పాపారావు ఇటీవల మృతిచెందగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబసభ్యులకు సంతాపం తెలిపారు. అనంతరం రంగు గాంధీ కోడలు కరెంటు షాక్‌తో మృతిచెందగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. అప్పారావుపేటలో బుద్దా వెంకన్న ఇటీవల మృతిచెందగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబసభ్యులకు సంతాపం తెలిపారు. ఆయన వెంట దారా యుగంధర్, ఎంపీపీ దారా మల్లికార్జునరావు, అబ్దుల్ జిన్నా, ఉయ్యాల లక్ష్మీనారాయణ, విష్ణు ఉన్నారు.

ఇంటర్ బోర్డు తప్పిదం!

ప్రశ్నపత్రం ప్రింట్ నాణ్యత లేక సమాధానం రాయలేకపోయిన విద్యార్థులు


ప్రశ్నపత్రంలో అస్పష్టంగా కన్పిస్తున్న గడులు

అశ్వారావుపేట, మార్చి 10: ఇంటర్మీడియట్ బోర్డు తప్పిదం కారణంగా తాము మార్కులు కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని భద్రాద్రి జిల్లా అశ్వారావుపేటకు చెందిన కొందరు విద్యార్థులు ఆరోపించారు. ఇంటర్మీడియట్ పరీక్షల్లో భాగంగా సోమవారం ద్వితీయ సంవత్సర ఆంగ్ల పరీక్ష జరిగింది. అయితే, ప్రశ్నపత్రంలోని ఒక ప్రశ్నలో తప్పిదం చోటుచేసుకున్నట్లు విద్యార్థులు చెబుతున్నారు. వారి కథనం ప్రకారం.. ఏడో ప్రశ్నలోని pi diagramలో pie chart ప్రశ్నను పొందపరిచారు. ఇది నాలుగు మార్కుల ప్రశ్న. కానీ ప్రశ్న పక్కన సమాధానం కోసం ఇచ్చిన గడుల్లో నాణ్యమైన ప్రింట్ లేదు. ఇలా ప్రింట్ సరిగా లేకపోవడంతో విద్యార్థులు ఈ ప్రశ్నకు సమాధానం రాయలేకపోయారు. ఈ ప్రశ్నకు సమాధానం తెలిసినప్పటికీ ప్రింట్ అస్పష్టంగా ఉండడం వల్ల విద్యార్థులు అయోమయానికి గురయ్యారు. సమాధానం రాయలేకపోయారు. దీంతో 4 మార్కులు కోల్పోయామన్న నిట్టూర్పుతో బయటకు వచ్చారు. ఫస్టియర్‌లో మంచి ర్యాంకు సాధించానని, ఈ ప్రశ్న ఆయోమయం వల్ల సెకండియర్‌లో 4 మార్కులు కోల్పోతానని, దీనివల్ల సెకండ్ ఇయర్‌లో ర్యాంకు తగ్గుతుందేమోననే ఆందోళన కలుగుతోందని అశ్వారావుపేట విద్యార్థిని సుమశ్రీ ఆవేదన వ్యక్తం చేసింది. ఈ విషయమై పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ అనితను 'నమస్తే తెలంగాణ' సంప్రదించగా.. విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళుతున్నట్లు సమాధానమిచ్చారు.

హాఫ్‌టైప్ బాధిత రైతు తోటను పరిశీలించిన డీవో

దమ్మపేట రూరల్, మార్చి 10: హాఫ్ టైప్ పామాయిల్ చెట్ల బాధిత రైతు తోటను తెలంగాణ ఆయిల్‌ఫెడ్ అశ్వారావుపేట డివిజినల్ అధికారి రాధాక్రిష్ణ, క్షేత్ర స్థాయి అధికారి సతీష్‌తో కలిసి సోమవారం పరిశీలించారు. 'నమస్తే తెలంగాణ' లో సోమవారం 'పామాయిల్ తోటలను నరికేస్తున్నారు' పేరుతో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. డివిజినల్ అధికారి మండల పరిధిలోని జగ్గారం గ్రామంలోని చెలికాని సూర్యారావు కుటుంబం పామాయిల్ తోటను సందర్శించారు. ఈ నెల 12న హైదరాబాద్ నుంచి అధికారుల బృందం వస్తుందని చెప్పారని సూర్యారావు తెలిపారు.

మిర్చి కల్లానికి నిప్పు..రూ. 15లక్షల ఆస్తినష్టం

పినపాక, మార్చి 10: కల్లంలో ఆరబోసి గ్రేడ్ చేసిన ఎండుమిర్చికి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించగా 150 బస్తాల మిర్చి దగ్ధమైన ఘటన మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. బాధిత రైతు పొనగంటి పురుషోత్తం, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పురుషోత్తం సుమారు 10 ఎకరాల మిర్చి పంట సాగు చేశాడు. మిరపకాయలను కోసి కల్లంలో ఆరబోసి గ్రేడింగ్ చేసి ఉంచాడు. తెల్లవారితే మార్కెట్‌కు తరలిద్దామని అనుకున్నాడు. ఈ క్రమంలో దుండగులు మిర్చికి నిప్పంటించడంతో కల్లంలో ఉన్న సుమారు 150 బస్తాల మిర్చి పూర్తిగా దగ్ధమైంది. చుట్టుపక్కల రైతులు, గ్రామస్తులు వచ్చి మంటలు ఆర్పే ప్రయత్నం చేసినప్పటికీ మొత్తం కాలి బూడిదయ్యాయి. మిర్చి విలువ సుమారు పెట్టుబడితో కలుపుకుని 15 లక్షలు ఉంటుందని బాధిత రైతు వాపోయాడు. ఘటనా స్థలాన్ని ఏడూళ్ళబయ్యారం సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై రాజ్‌కుమార్ సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతు పురుషోత్తం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

అశ్వారావుపేట రూరల్, మార్చి 10: అశ్వారావుపేట మండలంలోని పాతరెడ్డిగూడెం గ్రామ పంచాయతీని పైలెట్ ప్రాజెక్టుగా ప్రభుత్వం ఎంపిక చేసిందని, ఆ పంచాయతీలో 110 కొండరెడ్ల కుటుంబాలు నివాసం ఉండగా కేవలం 13 మందికి ఇందిరమ్మ గృహాలు మంజూరు చేశారని ఆదివాసీ కొండరెడ్ల సంఘం ఆధ్వర్యంలో సోమవారం గిరిజన దర్బార్‌లో పీవోకు వినతిపత్రం సమర్పించారు.

పురుగు మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

ములకలపల్లి, మార్చి 10: భార్య కాపురానికి రావడం లేదని మనస్థాపానికి గురై వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు.. మండల కేంద్రమైన ములకలపల్లిలోని శివాలయం వీధికి చెందిన పొదిల సతీశ్ (38) తాగుడుకు బానిసై నిత్యం భార్యను వేధిస్తుండడంతో భార్య జ్యోతి రెండు నెలల క్రిందట పుట్టింటికి వెళ్లిపోయింది. తన భార్య తిరిగి కాపురానికి రాకపోవడంతో మనోవేదనతో సతీష్ ఈ నెల 8న ఇంట్లో పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు సతీష్‌ను పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందాడు. మృతుడి తల్లి దుర్గ ఫిర్యాదు మేరకు ఎస్సై రాజశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

టేకులపల్లి, మార్చి 10: చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన ఘటన మండల పరిధిలోని బేతంపూడి గ్రామంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని బేతంపూడి గ్రామానికి చెందిన చేతుల రాములు (56) ఈ నెల 7వ తేదీన కొత్తగూడెం–ఇల్లెందు ప్రధాన రహదారి క్రాస్ చేస్తుండగా టేకులపల్లి బస్టాండ్ సెంటర్ నుంచి బోడు రోడ్డు సెంటర్‌కు ద్విచక్రవాహనంపై వెళ్తున్న మేకానిక్ రాఘు ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు అతడిని కొత్తగూడెం ప్రభుత్వ హాస్పటల్‌కు, అక్కడి నుంచి వరంగల్ ఎంజీఎంకు తరలించగా చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున మృతిచెందాడు.

భార్యపై కత్తితో దాడి

అశ్వారావుపేట, మార్చి 10: మద్యం మత్తులో భార్యతో గొడవపడిన ఒక వ్యక్తి ఆమెతో పాటు వదిన పైనా కత్తితో దాడి చేశాడు. పోలీసుల కథనం ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు జిల్లాకు చెందిన దమ్ము శ్రీనివాసరావు కుటుంబంతో కలిసి ఏడాది క్రితం అశ్వారావుపేట మండలం నారంవారిగూడెం వలస వచ్చాడు. కూలీ పని చేస్తున్న శ్రీనివాసరావు రోజూ మద్యం తాగి భార్య ఉమా మహేశ్వరితో గొడవ పడుతున్నాడు. ఈ నేపథ్యంలోనే ఆదివారం కూడా వారిద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. భయాందోళనకు గురైన ఉమా మహేశ్వరీ సమీపంలో ఉంటున్న అక్క కొప్పుల వెంకటలక్ష్మి ఇంటికి వెళ్లింది. విషయం తెలుసుకున్న భర్త వెంకట లక్ష్మి ఇంటి వద్ద ఉన్న భార్యతో మరోసారి గొడవపడి ఆగ్రహంతో ఆమెపై కత్తితో దాడి చేశాడు. అడ్డుకోబోయిన వెంకటలక్ష్మిపైనా దాడి చేసి గాయపరిచాడు. గ్రామస్తులు గాయపడ్డ మహిళలను చికిత్స కోసం కొత్తగూడెం ఆసుపత్రికి తరలించారు. వెంకటలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై యయాతి రాజు తెలిపారు.

క్రీడాపోటీలు ప్రారంభం

జూలూరుపాడు, మార్చి 10: మండలంలోని సాయిరాం తండా సమీపంలోని క్రీడా స్థలంలో సోమవారం ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు లేళ్ల వెంకటరెడ్డి ప్రారంభించారు. సీఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్సై రవి పాల్గొన్నారు.

లబ్ధిదారులకు న్యాయం చేయాలి

టేకులపల్లి, మార్చి10: ఇందిరమ్మ ఇండ్ల పథకం ఇప్పుడు యాప్‌లో మూడు విధాలుగా విభజించడం వలన నిజమైన లబ్ధిదారులు నష్టపోతున్నారని ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్) రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్